

# నేటిధాత్రి

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



శనివారం 30-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 56 రూ॥ 6.00








చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# ఆహారం కల్తీ.. ఆరోగ్యం సుస్తీ!

## లంచాల మత్తులో ఫుడ్ సేఫ్టీ అధికారులు

## కల్తీ కలిపి, విషం నింపి, కుళ్ళిన తిండి!?

### వేడి వేడి మడి.. ఆసుపత్రులు ఎదురు చూస్తున్నాయి రండి!!









- కల్తీ, కుళ్లిన ఆహారాలు.. కుదేలవుతున్న ఆరోగ్యాలు!
- అయినది, కానిది తిని క్యాన్సర్లు తెచ్చు కుంటున్నారు..
- బతికుండగానే జనం కుళ్ళిపోతున్నారు!?
- కల్తీలు తిని క్యాన్సర్లు కొని తెచ్చుకుంటున్నారు.
- కల్తీ తో కామెర్లు.. గుట్కా, గుడుంబాలతో క్యాన్సర్లు!
- కామెర్లు ముదిరి లివర్ క్యాన్సర్లు!
- గుట్కాలు తిని నోటి క్యాన్సర్లు.
- గుడుంబా తాగి జీర్ణాశాయ క్యాన్సర్లు.
- కడుపులో కనితులు.. పెద్ద పేగు క్యాన్సర్లు.
- ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ ఏం చేస్తున్నట్లు?

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్ని స్కాన్ చెయ్యండి



చోద్యం చూస్తున్న అధికారులు.. లంచాలకు అలవాటు పడ్డారు.

- కల్తీ ఆహారాలను అరికట్టకుండా ఏం వెలగ బెడుతున్నట్లు?
- దాడులు చేస్తున్నట్లు మీడియా లో రెండు మూడు రోజులు హడావుడి!
- కల్తీ పదార్థాలను సేకరించినట్లు పెద్ద పెద్ద ప్రకటనలు!
- అధికార వ్యవస్థలున్నా చర్యలు నాస్తి!
- పేరుకు పెద్ద పెద్ద హోటళ్ళు.. నాసిరం పదార్థాలు.
- విష రసాయనలతో నింపుతున్న వంటలు.
- అందమైన రంగులు..కుళ్ళిన కొవ్వులతో తయారైన నూనెలు.
- హైజెనిక్ అంటూ ప్రచారాలు.. లోజనిక్ వంటలు.
- పట్టణాల్లో ఆహారాలు.. పల్లెల్లో గుడుంబా, గుట్కాలు!
- తెలంగాణ ప్రజల జీవితాలు గాలిలో దీపాలు!
- ప్రజల ఆరోగ్యాలను గాలికి వదిలేస్తున్నారు!
- వేలల్లో కేసులు నమోదు చేస్తున్నారు.
- ఎంత మందికి శిక్షలు వేయించారు!
- వ్యాపారులతో కుమ్మక్కు అవుతున్నారు.
- ప్రజల జీవితాలతో అధికారులు కూడా ఆటలాడుకుంటున్నారు.
- అనారోగ్య తెలంగాణకు అందరూ కలిసి కారణమౌతున్నారు.

హైదరాబాద్, నేటిధాత్రి:

నిత్యం మనం ఆహారమే తీసుకుంటున్నామా? ఆరోగ్యం కాపాడే ఆహారమే తింటున్నామా? లేక విషాన్ని ఆహారంలో కలుపుకొని తింటున్నామా? విషానికి అలవాటు పడుతున్నామా? ఆకలిని విషంతో కూడిన ఆహారంతో కడుపు నింపుకుంటున్నామా? ఆకలి పేరుతో ఏది దొరికితే అది తింటున్నామా? కడుపు నింపుకుంటే చాలనుకొని తింటున్నామా? కొత్త కొత్త రుచుల పేరుతో ఏది దొరికితే దాన్ని తిని కడుపులోకి తోసేస్తున్నామా? రంగు, రుచులు చూసి లొట్టలేసుకుంటూ కడుపులో ఖాళీ లేకుండా తింటున్నామా? శుచి,శుభ్రత ఎలాగూ పట్టించుకోవడం లేదు. కనీసం తినేది కుళ్లిపోయిందా? మురిగిపోయిందా? మూడు, నాలుగు రోజుల కిందటే తయారు చేసి, పెట్టింది నూనెల్లో గోలిస్తే వేడివేడి వంటూ తింటున్నామా? వేలకు వేలు ఖర్చు చేసి ఆహారం తింటున్నామా? అనారోగ్యం కొని తెచ్చుకుంటున్నామా? లక్షలకు లక్షలు పోసిన నయం కాని మొండి రోగాలను కడుపులో మోసుకుంటున్నామా? ఈ విషయాలు ఎప్పుడైనా ఆలోచించే తింటున్నారా? ఇంట్లో చేసుకొని శుభ్రంగా తినాల్సిన ఆహారాన్ని హర్రీ, బర్రీ జీవితాల పేరుతో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టుకుంటు న్నామా? ఎందుకంటే మనం మార్కెట్లో ఏది తిన్నా కల్తీయే అన్నది తెలిసి కూడా అవే ఆరగిస్తున్నాము. కొత్త కొత్త పేర్లు పెట్టి తయారు చేస్తున్న పదార్దాలను చాలా ఇష్టంగా తింటు న్నాము. ఇది మన దౌర్భాగ్యమో..లేక కోరికోకి కష్టాలు తెచ్చుకో వడమో గాని, ఆరోగ్యాలను మాత్రం ఆవిరి చేసుకుంటున్నాము. మనం తింటున్న ప్రతి పదార్ధం కల్తీయే అని మనకు తెలుసు. ప్రభుత్వాలు కూడా హెచ్చరిస్తూనే వున్నాయి. అనేక కల్తీ ఆహారాలు వెలుగులోకి వస్తూనే వున్నాయి. ఒక్క కల్తీనే మన శరీరం స్వాగతించదు. అలాంటిది కుళ్లిన వాటిని కూడా తింటున్నాము. కుదేలౌతున్నాము. అయినది కానిది తింటూ కాన్సర్లు తెచ్చుకుంటున్నాము. దేశం మొత్తం మీద హోటల్ వ్యాపారం అనేది ఒక్క తెలంగాణలోనే వుందన్న సంగతి ఎంత మందికి తెలుసు. ఒక్క హైదరాబాద్లోనే సుమారు 10వేలకు పైగా చిన్నా,చితక హోటళ్లనుంచి మొదలు పెద్ద పెద్ద హోటళ్లు వున్నాయి. చిన్న హోటళ్లలో తింటే అనారోగ్యం. పెద్ద హోటళ్లలో తింటే ఆరోగ్యమని భ్రమ పడకండి. ఎంత హైజెనిక్ అని అనుకుంటామో అవే అంత లోజెనిక్ అని తెలుసుకోవడం ఎంతో మంచింది. గత కొన్ని సంవత్సరాలుగా మన హైదరాబాద్లో కొన్ని వేల హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అదికారులు పలు మార్లు దాడులు చేసి, నాణ్యత లేని ఆహార పదార్దాలను సీజ్ చేశారు. కాని వాటిలో కనీసం ఓ యాభై కేసులు కోర్టుల్లో నిలవలేదు. అదికారులు ప్రూవ్ చేయలేదు. కేవలం ఓ 25 హెటళ్లకు మాత్రం చిన్న చిన్న శిక్షలు పడ్డాయి. అంటే సీజ్ చేసి నాసిరకం ఆహార పదార్దాల రిపోర్టులు కోర్టు వరకు ఎందుకు చేరలేదు. ఆ హోటళ్లలో ఆహారం విషమని ఎందుకు నిర్ధారణ కాలేదు. అంటే మన దౌర్భాగ్యం ఎలా వుందో, వ్యవస్థ దుర్మార్గం కూడా అంతే వుంది. అందుకే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే హోటళ్లు కూడా మూడు పువ్వులు, ఆరు కాయలుగా విలసిల్లుతున్నాయి. ఏటా వేల కోట్లాది రూపాయాల వ్యాపారం సాగిస్తున్నాయి. వ్యాపారం ముసుగులో చేస్తున్న ఈ దుర్మార్గాలకు అదికారులు కూడా వత్తాసు పలుకుతున్నారు. పట్టుకున్నట్లే పట్టుకొని వాళ్లను కాపాడుతున్నారు. అక్రమ హోటళ్ల వ్యాపారానికి సహకరిస్తున్నారు. అదికారులు అవీనీతికి అలవాటు పడ్డారు. ఎంత పెద్ద నేరాలైనా సరే, కోర్టులో నిలబడలేకపోతున్నాయి. అలా హోటల్ వ్యాపారాల్లో కూడా కొనసాగుతున్నాయి. మిగతా వ్యాపారాలు వేరు. హోటల్ వ్యాపారాలు వేరు. ఇది ప్రజల ఆరోగ్యంతో ముడిపడివున్న వ్యాపారాలు. ప్రజలే లేకుంటే జరిగే వ్యాపారం కాదు. కాని ఆ ప్రజల రక్తం తాగడానికే వున్నట్లు కల్తీ ఆహార పదార్దాలను అమ్ముకుంటున్నారు. సొమ్ము చేసుకుంటున్నారు. ఆ కల్తీ ఆహారాలను తిని జనం క్యాన్సర్లు తెచ్చుకుంటున్నారు. ఆరోగ్యం సుస్తి చేసుకుంటున్నారు. కల్తీతో ముందు కామెర్లు వస్తాయి. అయినా తినడం మానేకపోవడంతో ఏకంగా లివర్ క్యాన్సర్లుతెచ్చుకుంటున్న వాళ్లు కొన్ని లక్షల మంది వున్నారు. ఒకప్పుడు గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆసుపత్రులు అనేవి కనిపించేవి కాదు. ఇప్పుడు ఎక్కడ చూసినా అవే ఆసుపత్రులు కనిపిస్తున్నాయి. క్యాన్సర్ చికిత్సలు చేస్తున్నాయి. ఒకప్పుడు ఊళ్లలో చూద్దామన్నా హోటళ్లు కనిపించేవి కాదు. కాని ఇప్పుడూ పల్లె, పట్టణం అనే తేడా లేదు. ప్రతి ఊరిలోనూ హోటళ్లుంటున్నాయి. బేకరీలు వచ్చేశాయి.వాటి ద్వారా రోగాలు వస్తున్నాయి. ఇక యువత పెద్దఎత్తున మత్తు పదార్దాలకు అలవాటు పడుతున్నారు. ముఖ్యంగా గుట్కాలు నమిలేస్తున్నారు. మింగేస్తున్నారు. నోటి క్యాన్సర్లు, జీర్ణాశయ క్యాన్సర్లు తెచ్చుకుంటున్నారు. మద్యానికి బానిసలైన వాళ్లు, గుడుంబాకు అలవాటు పడుతున్నారు. తక్కువ ధరలో వస్తుందడడంతో మోతాదుకు మించి తాగుతున్నారు. పేగులు పాడు చేసుకుంటున్నారు. జీర్ణాశయం తూట్లుపడిపోయేలా చేసుకుంటున్నారు. అయినా ఫుడ్ సేఫ్టీ అదికారులు కదిలే పరిస్దితి లేదు. ఇతర శాఖలతో సమన్వయం అసలే లేదు. గుడుంబాలు అమ్ముతుంటే ఎక్సైజ్ శాఖ పట్టించుకునే పరిస్దితిల్లో లేదు. ఫలానా చోట గుడుంబా అమ్మకాలు సాగుతున్నాయని పత్రికల్లో వార్తలు వచ్చేదాకా ఎక్సైజ్ శాఖ కదలదు. ఫలానా హోటల్లో కుళ్లిన ఆహారం భోజన ప్రియులకు అందిస్తున్నారు.అని పత్రికల్లో వస్తే గాని ఫుడ్ సేఫ్టీ అధికారులు కదలరు. ఆ సమయంలో ఓ రెండు రోజులు హడావుడి చేస్తారు. ఓ నాలుగు హోటళ్లు తనిఖీ చేస్తారు. నాలుగు హోటళ్లలో శాంపిల్స్ సేకరిస్తారు. ఆ నాలుగు రోజులు హోటల్ సీజ్ చేస్తారు. వాటిని ల్యాబ్కు పంపిస్తామంటారు. తర్వాత సడీ సప్పుడు వుండదు. ఈ లోపు ఆ హోటళ్లు తెరుచకుంటాయి. జనం మర్చిపోతారు.మళ్లీ అదే హోటళ్లలో జనం తింటూనే వుంటారు.ఇదీ మన వ్యవస్ధ తీరు. ఇంత పెద్ద వ్యవస్దలున్నా ఎందుకు కల్తీ కాటు వేస్తున్న వారిని శిక్షించడం లేదంటే ఎవరి వద్ద సమాదానం దొరకదు. ఎందుకంటే కల్తీల వార్తలు వినపడితే ప్రజల ఆరోగ్యాలేమౌతాయన్న దానికన్నా, తమకు కాసులు దొరికే చాన్స్ వచ్చిందని సంతోషించే అదికారులు కూడా వున్నారు. తమ చేతికి పని దొరికిందనుకుంటారు. లంచాలు దొరికే చాన్స్ చిక్కిందని సంబరపడతారు.కాని ప్రజల ఆరోగ్యాలను పాడు చేస్తున్న వారిని శిక్షించేలా చర్యలు తీసుకుంటామని మాత్రం అనుకోవడం లేదు. ఇంకా చెప్పాలంటే ఆ వ్యవస్దలోని అదికారులు తమకు ఆదాయం తగ్గుతోందని అనిపించినప్పుడల్లా హోటళ్ల మీద దాడులు నిర్వహించడం మొదలు పెడతారన్న అపవాదు కూడా వుంది.అది కూడా నిజమే అని అర్దమౌతూనే వుంది. కాకపోతే ప్రజల్లో కూడా చైతన్యం రావాలి. బైట ఫుడ్ తినకుండా వుండేందుకు సిద్దపడాలి. కాని అంత దూరం ఎవ్వరూ ఆలోచించడంలేదు. బైటపుడ్ తినకుండా ఎవ్వరూ వుండడం లేదు. ఎంత పేదలైనా సరే సమయానికి ఆహారం తెచ్చుకొని తినడం అలవాటు చేసుకుంటున్నారు. రుచిని మాత్రమే చూసుకుంటున్నారు. నాణ్యత అనేది పట్టించుకునే పాపాన తినేవారు కూడా లేరు. మరో వైపు అదికారులు కూడా పరోక్షంగా ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. అటు వ్యాపారులతో అదికారులు కుమ్మక్కువౌతున్నారు. అందరూ కలసి అనారోగ్య తెలంగాణకు కారణమౌతున్నారు.



22ND ANNIVERSARY
నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక



శనివారం 30-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 56 రూ॥ 6.00


# కాలంతో పోరాడలేక చతికిలపడ్డ కమ్యూనిస్టులు!?



- పినరయి విజయన్‌పై ఆరోపణలతో మళ్లీ చర్చలో వామపక్షాలు
- కాంగ్రెస్–బీజేపీ కుట్ర అంటూ సీపీఎం విమర్శలు
- మారిన కాలానికి తగ్గట్టు మారలేకపోయిన ఎర్రజెండా రాజకీయాలు
- బెంగాల్ నుంచి త్రిపుర వరకు క్షీణించిన వామపక్ష ప్రభావం
- ఉద్యమ రాజకీయాల నుంచి ఎన్నికల రాజకీయాలకు పరిమితమైన కమ్యూనిస్టులు
- యువతను ఆకర్షించడంలో విఫలమైన పాత సిద్ధాంతాలు
- జ్యోతిబసు స్థాయి నుంచి ఉనికి పోరాటం వరకు వామపక్షాల ప్రయాణం
- తెలంగాణలో కాంగ్రెస్‌తో పొత్తులు... బలహీనతకు నిదర్శనమా?
- ప్రజల్లో విప్లవ భావజాలం తగ్గదలతో ఇబ్బందుల్లో కమ్యూనిస్టులు
- కాలానికి అనుగుణంగా మారకపోతే రాజకీయ పతనం తప్పదా?

డెస్క్, నేటిధాత్రి:
కేరళ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న పినరయి విజయన్‌పై వచ్చిన ఆరోపణలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి. తన కుమార్తెకు లబ్ధి చేకూర్చేందుకు

12 లో

# ఆర్టీఐ వ్యవస్థ మరింత బలోపేతం అవసరం



- సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర సమాచార కమిషన్ సభ్యులు
- ఆర్టీఐ కార్యకలాపాలపై ముఖ్యమంత్రికి నివేదిక
- బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సమావేశం



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కమిషన్‌కు చెందిన ప్రధాన సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, సమాచార కమిషనర్లు బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాస్, దేశాల భూపాల్ శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
రాష్ట్ర సమాచార కమిషన్ బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కమిషన్ కార్యకలాపాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, వివిధ శాఖల్లో సమాచార హక్కు చట్టం అమలు పరిస్థితులపై ముఖ్యమంత్రికి వివరించారు.
ఈ సందర్భంగా ప్రధాన సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శక పరిపాలన అందించడంలో ఆర్టీఐ చట్టం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చే సమాచారం హక్కు దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచేందుకు కమిషన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. పెండింగ్‌లో ఉన్న అప్పీళ్ల పరిష్కారానికి ప్రత్యేక విచారణలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.
అలాగే గ్రామీణ ప్రాంతాల్లో కూడా సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపడుతున్నామని కమిషన్ సభ్యులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన పెరగడానికి ఆర్టీఐ వ్యవస్థ మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.
సమాచార హక్కు చట్టం అమలులో సాంకేతికత వినియోగాన్ని పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా కమిషనర్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఆన్లైన్ ద్వారా ఫిర్యాదులు, అప్పీలు స్వీకరించడం, విచారణల ప్రక్రియను సులభతరం చేయడం, ప్రజలకు వేగంగా సమాచారం అందించేందుకు డిజిటల్ విధానాలను అమలు చేస్తున్నామని తెలిపారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ పనితీరును అభినందించారు. ప్రజలకు సమయానికి సమాచారం అందడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.
పారదర్శక పాలన అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల విశ్వాసాన్ని పెంచే విధంగా సమాచార కమిషన్ తన బాధ్యతలను నిర్వర్తించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమాచార హక్కు సేవలు అందించేందుకు అవసరమైన సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని హామీ ఇచ్చారు.
ఈ సమావేశంలో సమాచార కమిషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నీట్ పేపర్ లీక్ బాధ్యత ఎవరిది?

- యూపీఎస్సీని చూసి నేర్చుకోవాలని ఎన్‌టీఏకు సుప్రీంకోర్టు సూచన
- విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళనపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
నీట్–యూజీ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన కీలక పరీక్షలో ఇంత పెద్ద స్థాయిలో లోపాలు ఎలా జరిగాయని కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టీఏను ప్రశ్నించింది. "ఇన్ని నిఘా వ్యవస్థలు, కమిటీలు ఉన్నా పేపర్ ఎలా లీకైంది?" అని ధర్మాసనం ప్రశ్నించింది. యూపీఎస్సీ వంటి ప్రతిష్ఠాత్మక పరీక్షల్లో ఇలాంటి ఘటనలు బయటకు రావడం లేదని గుర్తుచేస్తూ, "యూపీఎస్సీని చూసి నేర్చుకోండి" అంటూ ఎన్‌టీఏకు ఘాటు సూచన చేసింది. నీట్ పరీక్షల సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన హై లెవల్ కమిటీ చైర్మన్, ఇస్రో మాజీ చీఫ్ డాక్టర్ కె.రాధాకృష్ణన్ కోర్టుకు హాజరయ్యారు. పేపర్ సెట్టింగ్ ప్రక్రియలో కొన్ని లోపాలు ఉన్నాయని అంగీకరించిన ఆయన, ప్రస్తుతం వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అయితే కేవలం సంస్కరణలు సరిపోవని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. "తప్పు జరిగితే బాధ్యత ఎవరిది? జవాబుదారీతనం లేకుండా ఎన్ని కమిటీలు వేసినా ప్రయోజనం ఉండదు" అని ఘాటుగా పేర్కొంది.
కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుందని తెలిపారు. జూన్ 21న జరిగే పరీక్ష కోసం కొత్త భద్రతా వ్యవస్థలు అమలు చేస్తున్నామని చెప్పారు. తదుపరి విచారణను జులై రెండో వారానికి వాయిదా వేశారు.

# అక్రమ వలసదారులకు మమత చేయూత?

- తృణమూల్ నేతల అండతో చొరబాట్లు?
- సరిహద్దుల వెంట పెరుగుతున్న అక్రమ రాకపోకలు
- వెలుగులోకి వస్తున్న సంచలన కథనాలు



కోల్‌కతా, నేటిధాత్రి:
పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో అక్రమ వలసల అంశం మరోసారి తీవ్ర చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా బంగ్లాదేశ్

12 లో

# అంచనాలను మించి ధాన్యం ఉత్పత్తి



- చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అదనపు కొనుగోళ్లకు రూ. 16,479 కోట్లు ఖర్చు

హైదరాబాద్, నేటిధాత్రి:
దేశంలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం అధిక స్థాయిలో ధాన్యం సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత తీసుకుందని స్పష్టం చేశారు. ఇందుకోసం రూ. 16,479 కోట్లు అదనంగా ఖర్చు చేసినట్లు వెల్లడించారు.
రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం సేకరణ కోసం 13 వేల వాహనాలు, రెండు లక్షల మంది సిబ్బందిని సిద్ధం చేశామని తెలిపారు. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో రూ. 11,050 కోట్లు జమ చేసినట్లు చెప్పారు.
"ఈసారి రాష్ట్రంలో 143 లక్షల టన్నుల ధాన్యం పండగా, ఇప్పటివరకు 73 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచింది" అని మంత్రి పేర్కొన్నారు.
ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో చివరి గింజ వరకు సేకరణ కొనసాగుతుందని రైతులకు భరోసా ఇచ్చారు.

# మహనీయుల విగ్రహాల ఏర్పాటులో ఇబ్బందులు

- అధికారులతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సమీక్ష
- ప్రజల భావోద్వేగాలను గౌరవించాలని సూచన



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాల్లో విగ్రహాల ఏర్పాటుకు ఎదురవుతున్న ఇబ్బందులపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. విగ్రహాల ఏర్పాటులో అధికారులు, పోలీసులు సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. నియమాలకు విరుద్ధంగా ఉన్న స్థలాల విషయంలో ముందుగానే నోటీసులు ఇవ్వాలని, చివరి నిమిషంలో అభ్యంతరాలు చెప్పవద్దని అధికారులకు స్పష్టం చేశారు. దళిత సంఘాల నాయకులపై అనవసర కేసులు నమోదు చేయవద్దని మంత్రి ఆదేశించారు. ప్రజల భావోద్వేగాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. అంబేద్కర్, ఫులే, జగ్జీవన్ రామ్ ఆశయాలే ప్రభుత్వానికి మార్గదర్శకాలని తెలిపారు.

# సెక్స్ వర్కర్లపై దాడులు సరికాదు





- వారు కూడా మనుషులే.. గౌరవంగా బతికే హక్కు ఉంది
- లైంగిక వృత్తిలో ఉన్నవారికి ఆధార్ కార్డులు ఇవ్వాలి
- సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
స్వచ్ఛందంగా లైంగిక వృత్తిని ఎంచుకున్న వారిని నేరస్తుల్లా చూడకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సెక్స్ వర్కర్లకు కూడా రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులు సమానంగా వర్తిస్తాయని పేర్కొంటూ దేశవ్యాప్తంగా పోలీసు వ్యవస్థ, మీడియా, ప్రభుత్వ యంత్రాంగానికి కీలక మార్గదర్శకాలు జారీ చేసింది.

12 లో

# కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు భారీ బాధ్యత



- 200 ఇంటర్‌సిటీ రైళ్ల తయారీకి రంగం సిద్ధం
- తెలంగాణకు కేంద్రం మరో కీలక ప్రాజెక్టు
- ప్రధాని మోదీ, మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలోని కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు కేంద్ర ప్రభుత్వం భారీ ప్రాధాన్యం కల్పించింది. రాబోయే

12 లో

# కరెంట్‌కు కోత పెట్టే కుట్ర?

## రైతులకు మూడు గంటల కరెంట్ చాలనడం దారుణం: హరీశ్ రావు



- కోదండరెడ్డి వ్యాఖ్యలు రేవంత్ మనసులో మాటేనా?
- రైతు డిస్కం పేరిట 24 గంటల కరెంట్‌కు కోత పెట్టే కుట్ర?
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర విమర్శలు

హైదరాబాద్, నేటిధాత్రి:
"రైతులకు 24 గంటల విద్యుత్ అవసరం లేదు.. మూడు గంటల కరెంట్ చాలు" అంటూ కాంగ్రెస్ నేత, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం కోదండరెడ్డి వ్యక్తిగత అభిప్రాయాలు కావని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనసులోని అసలు ఆలోచనలేనని ధ్వజమెత్తారు.
రైతు డిస్కం పేరుతో ప్రభుత్వం కొత్త నాటకానికి తెరలేపిందని, దీని అసలు ఉద్దేశం రైతులకు అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌ను క్రమంగా తగ్గించడమేనని ఆరోపించారు. తెలంగాణ రైతాంగాన్ని మళ్లీ చీకట్ల యుగంలోకి నెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు.
హరీశ్ రావు మాట్లాడుతూ, "పొలం అంటే ఏమిటో తెలియని వాళ్లు, బోరు ఆగిపోతే పంట ఎలా ఎండిపోతుందో అర్థం కాని వాళ్లు మాత్రమే రైతుకు మూడు గంటల కరెంట్ చాలంటారు. రైతు రాత్రింబవళ్లు పొలంలో కష్టపడతాడు. పంట కోసం నీటిపై ఆధారపడతాడు. అలాంటి రైతు జీవితాన్ని అర్థం చేసుకోకుండా మాట్లాడటం అత్యంత బాధ్యతారాహిత్యం" అని విమర్శించారు.
అమెరికా పర్యటన సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఇప్పుడు వాటినే అమలు చేసే ప్రయత్నం జరుగుతోందని హరీశ్ రావు ఆరోపించారు. రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదన్న భావనను కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగా అమలు చేయాలని చూస్తోందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్



అందించి తెలంగాణ వ్యవసాయాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధిలో విద్యుత్ కీలక పాత్ర పోషించిందని, తెలంగాణ రైతు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని హరీశ్ రావు విమర్శించారు. "రుణమాఫీ అటకెక్కింది.. రైతు బంధు బంద్ అయింది.. పంట బోనస్ బోగస్ అయింది.. ఎరువుల సరఫరాలో ప్రభుత్వం ఫెయిల్ అయింది.. పంట కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.. ఇప్పుడు 24 గంటల కరెంట్‌పైనా కోత పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు" అంటూ మండిపడ్డారు. రైతు డిస్కం వెనుక అసలు ఉద్దేశం ఏమిటో ప్రభుత్వం ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల కోసం ప్రత్యేక డిస్కం ఏర్పాటు పేరుతో విద్యుత్ సరఫరాలో కోతలు పెట్టాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను తెలంగాణ రైతాంగం నిశితంగా గమనిస్తోంది. కరెంట్ కోతలతో రైతులను ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరు. రైతు వ్యతిరేక విధానాలకు రానున్న రోజుల్లో తెలంగాణ రైతాంగమే తగిన బుద్ధి చెబుతుంది" అని హరీశ్ రావు హెచ్చరించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం కన్నా రైతులను ఇబ్బందుల్లోకి నెట్టే విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. రైతు సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.




# రైతు డిస్కమ్ ప్రభుత్వ కుట్ర

## రైతు డిస్కమ్ తో వ్యవసాయానికి ఎండ్రిన్ పోసినట్టే

- రైతులకు అన్యాయం చేస్తూ 1999 నాటి కాల్పుల ఘటనను ప్రభుత్వం కొని తెచ్చుకోవద్దు
- రైతులకు మంచి చేసే నిర్ణయమైతే ఆరు నెలలు ఎందుకు సీక్రెట్ గా ఉంచారు
- డిస్కమ్ లకు వేల కోట్ల బకాయిలు పెట్టి ప్రభుత్వమే ద్రోహం చేసింది
- రైతుల భవిష్యత్ ను ఆగం చేసే ఈ ప్రపోజల్ ను ఈఆర్సీ రిజెక్ట్ చేయాలి
- రైతు డిస్కమ్ పై పబ్లిక్ హియరింగ్ లో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ , నేటిధాత్రి:
రైతు డిస్కం పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ రైతాంగాన్ని నట్టేట ముంచే కుట్ర చేస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రైతులు అడగకుండానే విద్యుత్ సంస్కరణల పేరుతో చేపట్టిన ఈ చర్య రైతుల పాలిట శాపంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డిస్కమ్ ఏర్పాటు వ్యవసాయంపై ఎండ్రిన్ చల్లడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు డిస్కమ్ ఏర్పాటుపై తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ శుక్రవారం ఎర్రగడ్డలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన పబ్లిక్ హియరింగ్ లో కవిత పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతులకు మంచి చేసే ఆలోచనలో ఉంటే ఆరు నెలలుగా ఈ విషయాన్ని ఎందుకు దాచి ఉంచిందో చెప్పాలన్నారు. యావత్ తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేసే ప్రయత్నాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే 1999 నాటి కాల్పుల ఘటనను కొని తెచ్చుకున్నట్లే అవుతుందని హెచ్చరించారు. తెలంగాణ రైతుల భవితవ్యాన్ని నిర్ణయించే ఈ అంశంపై 33 జిల్లాల్లో పబ్లిక్ హియరింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఏ విధంగానూ వయిబుల్ కాని ఈ ప్రపోజల్ ను తిరస్కరించాలని ఈఆర్సీకి విజ్ఞప్తి చేశారు.

**1999 నాటి కాల్పుల ఘటన కొని తెచ్చుకోవద్దు**

12 లో



నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY 2004-2026



శనివారం 30-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 56 రూ॥ 6.00


# అక్షర ప్రగతి పథంలో

## నేటిధాత్రి






పదునైన అక్షరం, చైతన్యవంతమైన భావం ఈ సమాజానికి అవసరమని, కలం, కాగితం చేత పట్టుకొని **"నేటిధాత్రి"** పత్రిక ప్రయాణం ప్రారంభించి **"22 వసంతాలు".**

తెలంగాణా ఉద్యమాన్ని తన భుజాల మీద మోస్తూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. ఉద్యమం కోసం "నేటిధాత్రి" తనకు తాను సర్వస్వం త్యాగం చేసింది.

తెలంగాణా కోసం, ఆత్మ గౌరవం కోసం, తెలంగాణ ఆస్తిత్వం కోసం "నేటిధాత్రి" అక్షర పోరాటం ముందుండి చేసింది. ఇప్పుడు తెలంగాణ వికాసం కోసం సాగుతోంది. ప్రజా గొంతుకై నిటారుగా నిలబడుతోంది.

అందుకు "నేటిధాత్రి" కోసం ఎందరో **ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, సన్నిహితులు, సమాజ సేవకులు, మేధావులు, వ్యాపారులు, అధికారులు** ఇలా అన్ని రంగాలకు చెందిన సేవాతత్పరులు చేయూతనందిస్తూ వచ్చారు. వాళ్లందరికీ అక్షరాభివందనాలు, కృతజ్ఞతలు.

ఈ మీ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని "నేటిధాత్రి" పత్రిక **22 వసంతాల** సందర్భంగా మీ అందరి సహాయ, సహకారాలతో మరింత ముందుకు సాగేలా ఆశీర్వదించాలని...

*అక్షర వేడుకతో...*

మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
CEO, నేటిధాత్రి9 TV
డైరెక్టర్, ధాత్రి గ్రూప్స్

మీ
**కట్టా రాఘవేందర్ రావు**
చీఫ్ ఎడిటర్ - నేటిధాత్రి
CEO, ధాత్రి గ్రూప్స్

# సమాజంలో పెరుగుతున్న నిర్లక్ష్యం...

## తల్లిదండ్రుల బాధ్యత ఎక్కడ.....యువత దారి తప్పితే... కుటుంబమే బాధ్యత తీసుకోవాల్సిన సమయం..




**వరంగల్, నేటిధాత్రి:** ప్రస్తుతం సమాజంలో చోటుచేసుకుంటున్న అనేక ఘటనలు ఒక ముఖ్యమైన ప్రశ్నను లేవనెత్తుతున్నాయి. "పిల్లలు తప్పు దారిలోకి వెళ్తుంటే బాధ్యత ఎవరిది?" యువతలో పెరుగుతున్న నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన లేకపోవడం, అర్ధరాత్రి వేళల్లో రోడ్లపై సంచారం, మైనర్ల చేత వాహనాల నడిపించడం వంటి అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. చట్టాలు తమ పని తాము చేసుకుంటూ ముందుకు వెళ్తున్నప్పటికీ, కొందరు తల్లిదండ్రులు మాత్రం తమ పిల్లల తప్పులను సమర్థించే ప్రయత్నం చేయడం మరింత ఆందోళనకరంగా మారుతోంది. పిల్లలు చేసిన తప్పులను అంగీకరించకుండా, కేసులు నమోదైతే పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేయడం, రాజకీయ సిఫార్సుల కోసం పరుగులు పెట్టడం వంటి ఘటనలు తరచూ కనిపిస్తున్నాయి.

**"ముందు మన ఇల్లు చక్కదిద్దుకుందాం...!"** సమాజాన్ని మార్చాలని కోరుకునే ప్రతి ఒక్కరూ ముందుగా తమ కుటుంబాన్ని పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని సామాజిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు? ఎవరితో తిరుగుతున్నారు? సమయానికి ఇంటికి వస్తున్నారా? అనే విషయాలపై తల్లిదండ్రులు నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. పిల్లలు తప్పు చేస్తే తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి... "భర్త తప్పు చేస్తే భార్య".., "భార్య తప్పు చేస్తే భర్త" పరస్పరం ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. కుటుంబంలో ఎవరు ఏం చేస్తున్నారు?, ఎలాంటి మార్గంలో నడుస్తున్నారు అనే విషయాలను ఒకరికొకరు గమనిస్తూ, సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలి. ఎందుకంటే కుటుంబంలో ఒకరి నిర్లక్ష్యం చివరకు మొత్తం కుటుంబానికే ఇబ్బందులు తెచ్చే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాత్రి వేళల్లో మైనర్లు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ రోడ్లపై తిరగడం, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం, ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని చట్టం చెబుతున్నప్పటికీ, అదే తల్లిదండ్రులు బైకులు ఇచ్చి బయటకు పంపించడం బాధ్యతారాహిత్యంగా మారుతోంది.

**తప్పు కప్పిపుచ్చడం కాదు... సరిదిద్దడం ముఖ్యం....** పిల్లలు తప్పు చేస్తే వారిని మందలించి సరైన మార్గంలో నడిపించాల్సింది పోయి, వెనకేసుకొచ్చే ధోరణి సమాజానికి ప్రమాదకరంగా మారుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కుటుంబంలో ఒకరు చేసిన తప్పు చివరకు మొత్తం కుటుంబానికే ఇబ్బందులు తెచ్చిపెడుతుందని గుర్తించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో చిన్న విషయాలను ఆవేశంతో పెద్ద సమస్యలుగా మార్చుకుంటూ, చట్టపరమైన ఇబ్బందులు తెచ్చుకుంటున్న ఘటనలు కూడా పెరుగుతున్నాయి. సమస్యలను సానుకూలంగా పరిష్కరించాల్సిన సమయంలో "ఇగో"లకు వెళ్లడం మరింత నష్టాన్ని కలిగిస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**చట్టం ముందు అందరూ సమానమే..!** ఎంతటి హోదా, పరిచయాలు, ప్రభావం ఉన్నా చట్టం ముందు అందరూ సమానమే అన్న విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. తప్పు చేసినట్టు రుజువైతే ఎవరైనా శిక్ష తప్పదని చట్టం చెబుతోంది. పిల్లలు చేసిన తప్పుల కారణంగా పెద్దలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఘటనలు ఇటీవల ఎక్కువవుతున్నాయి. అందుకే "ముందస్తు జాగ్రత్తే మేలుకి మార్గం" అన్న విషయాన్ని ప్రతి కుటుంబం గుర్తించాల్సిన అవసరం ఉందని సామాజిక వర్గాలు సూచిస్తున్నాయి.

**సమాజ బాగు కోసం ప్రతి ఒక్కరి బాధ్యత...** యువతను సరైన దారిలో నడిపించడం కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. కుటుంబం, విద్యాసంస్థలు, సమాజం కలిసి పనిచేసినప్పుడే మార్పు సాధ్యమవుతుంది. పిల్లలను ప్రేమించడం అంటే వారి తప్పులను కప్పిపుచ్చడం కాదు.. మంచి చెడులను అర్థం చేసుకునేలా చేయడం. ఇప్పుడు అయినా తల్లిదండ్రులు మేల్కొని, పిల్లల భవిష్యత్తు కోసం అప్రమత్తంగా వ్యవహరించాల్సిన సమయం వచ్చింది. సమాజం బాగుపడాలంటే ప్రతి ఇంట్లోనూ బాధ్యతాయుతమైన ఆలోచన మొదలవ్వాలి.

# ప్రారంభమైన పాలీసెట్ ధ్రువ పత్రాల పరిశీలన



**భూపాలపల్లి, నేటిధాత్రి:** పాలీసెట్ 2026 అడ్మిషన్స్ కొరకు నిర్వహిస్తున్న దృవపత్రాల పరిశీలన ప్రారంభమైనట్లు భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రమణారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 29 నుండి మొదలై జూన్ ఒకటవ తేదీ వరకు జరిగే ధ్రువ పత్రాల పరిశీలన లో భాగంగా ధ్రువ పత్రాల పరిశీలన మొదలైనట్లు, అలాగే పాలీసెట్ 2026 లో ప్రవేశం పొంద కోరు వారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూపాలపల్లి యందు ధ్రువ పత్రాల పరిశీలనకు హాజరు కావాల్సిందిగా సూచించారు ఈ కార్యక్రమంలో అధికారులుగా శ్రీధర్, దేవేందర్ శ్రీనివాస్, రాజకుమార్ పాల్గొన్నారు

# తల్లి--బిడ్డల సంక్షేమానికి సమన్వయంతో సేవలు అందించాలి



**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నర్సంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నర్సంపేట ప్రాజెక్టు శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి మధురిమ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మహిళా భద్రత వారోత్సవాల్లో భాగంగా "బంగారు బాల్యానికి 1000 మెట్లు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా ఐసీడీఎస్, వైద్యశాఖలు రెండు కళ్లు లా పనిచేస్తున్నాయని అన్నారు. తల్లి--బిడ్డల సంక్షేమం కోసం ప్రతి కుటుంబంలో ఒక సభ్యుడిలా సేవలు అందించాలని సూచించారు. రెండు శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. డాక్టర్ శ్రావణ్ మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలలో ఎలాంటి అనుమానాలు ఉన్నా వైద్యులను సంప్రదించాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో అందించేందుకు అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి మధురిమ మాట్లాడుతూ గర్భిణిగా నమోదు అయినప్పటి నుంచి తల్లి ఆరోగ్యంతో పాటు బిడ్డ ఎదుగుదలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం చిన్నారుల అవసరాలను బాల్య దశ నుంచే శ్రద్ధగా గమనించాలని సూచించారు. భోజనం సమయంలో ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండాలని, ఆహారాన్ని ఆస్వాదిస్తూ తినే అలవాటు పెంపొందించాలని అన్నారు. అమ్మమ్మ, నానమ్మల ఒడికి పిల్లలు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లభారతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు అమ్మ ఒడితో సమానమని, అక్కడ అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐసీడీఎస్, వైద్యశాఖ సమన్వయంతో పిల్లలకు పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. సహాయ శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి జ్యోతి మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరైన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తల్లి--బిడ్డల సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి మధురిమ, సహాయ శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి జ్యోతి, డాక్టర్ శ్రావణ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అరుణ, పారిజాతం, ఝాన్సీరాణి, సహాయక నర్సు మిడ్‌వైఫ్‌లు కవిత, రాజమణి, నల్లా భారతి, గుడ్ రాధ, బి.శిరీష, డి.రమాదేవి, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి జైలు శిక్ష



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు న్యాయస్థానం జైలు శిక్షతో పాటు జరిమానా విధించింది. నర్సంపేట ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మంగలితండకు చెందిన జటోత్ సంపత్ ,గూడూరు మండలం రాములుతండకు చెందిన కెలోత్ సంపత్ మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. వీరిని గురువారం నర్సంపేట అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి. గిరిధర్ ఎదుట హాజరుపరచగా, ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించారు. అనంతరం వారిని మహబూబాబాద్ జైలుకు తరలించినట్లు నర్సంపేట ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

# మట్వాడా పోలీసుల చాకచక్యం



## హత్యాయత్నం కేసులో ఆరుగురు అరెస్ట్...

**వరంగల్, నేటిధాత్రి:** మట్వాడా పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నానికి పాల్పడిన ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) సెక్షన్లు 109, 189, 190 కింద క్రైమ్ నం.254/2026గా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, సిలివేరు చందు (ఏ1), మిద్దెపాక అభినంద్ అలియాస్ సిద్దు (ఏ2), మహమ్మద్ గౌస్ ఖాన్ అలియాస్ అబ్బు (ఏ3), మిద్దెపాక పాల్సన్ (ఏ4), చెరుకు శివసాయి (ఏ5), ఎరుకొండ వినయ్ (ఏ6)లు పాత కక్షల నేపథ్యంలో ముఠాగా ఏర్పడి దాడికి పాల్పడ్డారు. ఈ నెల 24వ తేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో హంటర్ రోడ్డులోని సెవెన్ మోరీస్ సమీపంలో గల శ్రీ కార్తికేయ ఐరన్ హార్డ్‌వేర్ షాప్ వద్ద ఫిర్యాదుదారుడు బతుక ఉత్తమ్ కిషోర్ మరియు అతని స్నేహితులపై కూరగాయలు కోసే కత్తి, కర్రలు, బీరు సీసాలతో తీవ్రంగా దాడి చేసి హత్యాయత్నానికి యత్నించినట్లు పోలీసులు వెల్లడించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మట్వాడా సబ్-ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టి, మే 29న పోతననగర్‌లోని మోడరన్ ధోబీ ఘాట్ సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకుంది. దాడిలో ఉపయోగించిన రక్తపు మరకలున్న కత్తిని కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం వారిని వరంగల్‌లోని మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచి, 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ శాఖ నగరంలోని రౌడీ షీటర్లు, అల్లరి మూకలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారికి గట్టి హెచ్చరిక జారీ చేసింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేసింది.

# వనపర్తి మీ సేవ సెంటర్లలో సదరం ప్లాట్ బుక్ చేసుకోవడం లేదు

## బాధితులు బాధితులు సీఎం ప్రజాభవన్ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తాం

**వనపర్తి, నేటిధాత్రి:** జిల్లా కేంద్రంలో మీసేవ నిర్వాహకులు సదరం ప్లాట్ బుక్ చేసుకోవడం లేదని బాధితులు తెలిపారు బాధితులు మీసేవ సెంటర్ దగ్గరికి వెళితే సదరం క్యాంప్ ప్రభుత్వం నుండి వికలాంగుల సర్టిఫికెట్ పొందడానికి మీసేవ సెంటర్లో స్లాట్ బుక్ కావడము లేదని చెపుతున్నారని బాధితులు చెప్పారు కొత్త బస్టాండ్ దగ్గర మీసేవ సెంటర్ దగ్గరికి బాధితులు వెళితే వికలాంగుల సదరం సర్టిఫికెట్ స్లాట్ బుక్ లేదని ప్రభుత్వం విడుదల చేయలేదని మీసేవ నిర్వాహకులు చెబుతున్నారని బాధితులు చెప్పారు సదరం సర్టిఫికెట్ వికలత్వం వికలాంగుల సర్టిఫికెట్లు జారీ చేయడానికి ప్రభుత్వం మీసేవ సెంటర్లకు అనుమతులు ఇచ్చిందని బాధితులు తెలిపారు వనపర్తి మీసేవ కుల పై ముఖ్యమంత్రి కార్యాలయం ప్రజా భవన్ చీఫ్ సెక్రటరీ హైదరాబాద్ వనపర్తి జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లా కార్యాలయం ప్రజావాణి వనపర్తి తహసిల్దార్ ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేస్తామని బాధితులు చెప్పారు మీసేవ నోటీస్ బోర్డ్ పై తహసిల్దార్ ఆర్టీవో సెల్ ఫోన్ నెంబర్లు ఫిర్యాదుల విభాగం నెంబర్లు ఉంచాలని బాధితులు చెప్పారు . గ్రామీణ ప్రాంత ప్రజల నుండి రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం డబ్బులు తీసుకోకుండా అధికంగా డబ్బులు తీసుకొని గ్రామీణ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ అన్ని కాగితాలు ఇచ్చిన ఇంకా ఒక కాగితం ఇవ్వలేదని గ్రామీణ ప్రజలను మీ సేవ వారు ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు చెప్పారు వనపర్తి జిల్లా కలెక్టర్ వనపర్తి తహసిల్దార్ వనపర్తి మీ సేవ వారిపై విచారణ జరిపి గ్రామీణ ప్రాంత ప్రజలకు వనపర్తి పట్టణ ప్రజలకు బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నేటిధాత్రి:** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట,నమ్నూర్ లలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఎస్.ఆర్.ఎం.,గాయత్రి రైస్ మిల్లులను సందర్శించి ధాన్యం కొనుగోలు,దిగుమతి ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం దాదాపు 1 లక్ష 60 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు. హమాలీల సమస్యను అధిగమించేందుకు స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి,దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని,రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెద్దపల్లి,కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని,అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసారి ధాన్యం తరలించేందుకు ట్రాక్టర్లను సైతం వినియోగించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని జై యోగేశ్వర రైస్ మిల్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి, సి.ఎం.ఆర్. ప్రక్రియను పరిశీలించారు. రైతు సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని,కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని,నిర్దేశిత సి.ఎం.ఆర్. లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాలు,రైస్ మిల్లుల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులకు భరోసా కల్పించాలి



## అక్రిడిటేషన్ కార్డుల జారీతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలి టిడబ్ల్యూజేఎఫ్.....

**మంచిర్యాల, నేటిధాత్రి:** వర్కింగ్ జర్నలిస్టుల హక్కులను ప్రభుత్వం పరిరక్షించాలని, అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు,జిల్లా కార్యదర్శి గడ్డం సత్యాగౌడ్ మాట్లాడుతూ..జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు. గత అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగిసి రెండేళ్లకు పైగా గడిచినా,కొత్త కార్డుల జారీ ఆలస్యం కావడం వల్ల అనేక మంది అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని,అలాంటి జర్నలిస్టుల సంక్షేమ బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పూర్తి పారదర్శకతతో వ్యవహరించి ఎలాంటి సిఫారసులకు తావు లేకుండా అర్హులను ఎంపిక చేయాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వర్కింగ్ జర్నలిస్టులకు ప్రత్యేక కోటా కల్పించాలని,ఇంటి స్థలాలు, ఆరోగ్య కార్డులు,ప్రమాద బీమా వంటి సౌకర్యాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి జర్నలిస్టుకు కనీసం రూ. 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో పూర్తి ఫీజు రాయితీతో విద్య అందించే విధంగా ప్రత్యేక పథకాలు రూపొందించాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమం,భద్రత,హక్కుల పరిరక్షణ కోసం టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కామెర వెంకటస్వామి,రాష్ట్ర కమిటీ సభ్యుడు సానగొండ శ్రీనాథ్, కమిటీ సభ్యులు సతీష్, సురేందర్,సందేవేని నరసయ్య యాదవ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం గ్రామపంచాయతీలో దారుణ పరిస్థితి

## హెల్త్ సెంటర్ పక్కనే మేకల అవశేషాలు, దుర్వాసనతో రోగుల ఇబ్బందులు...



**మంగపేట, నేటిధాత్రి:** ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామపంచాయతీ ఆవరణం పక్కన ఉన్న చికెన్ సెంటర్ వద్ద తీవ్ర అస్వచ్ఛత నెలకొంది. హెల్త్ సెంటర్‌కు ఆనుకుని ఉన్న ప్రదేశంలో మేకలను కోసి వాటి తోలు, మాంసాహార అవశేషాలను అక్కడికక్కడే వదిలివేయడంతో దుర్వాసన తీవ్రంగా వ్యాపిస్తోంది. స్థానిక ప్రజలు మరియు చుట్టుపక్కల నివాసితులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెల్త్ సెంటర్‌కు వచ్చే రోగులు, మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. దుర్వాసన కారణంగా చికిత్స అందించడం కూడా కష్టంగా మారిందని వారు పేర్కొన్నారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన ఈ పరిస్థితిపై గ్రామపంచాయతీ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ మాంసం వ్యర్థాలను బహిరంగంగా పడేస్తున్న చికెన్ షాప్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిసరాలను శుభ్రం చేయించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోకపోతే ప్రజలు ఆందోళనకు దిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# సులబ్ కర్మచారి కార్మికులకు ప్రతినెల 7న వేతనాలు చెల్లించాలి.

## ఐఎఫ్టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి బ్రహ్మానందం



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** శ్రీరాంపూర్ డివిజన్‌లో సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కర్మచారి కాంట్రాక్ట్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, వీరందరికీ సక్రమంగా ప్రతి నెల 7వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జీఎం కార్యాలయంలో ఎస్ఓటు జీఎం సత్యనారాయణ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయు సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి బ్రహ్మానందం మాట్లాడుతూ.. శ్రీరాంపూర్ డివిజన్‌లో సుమారు 50 మంది సులబ్ కర్మచారి కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ గైడ్‌లైన్స్ ప్రకారం ప్రతి నెల 7వ తేదీలోపు వేతనాలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ, సింగరేణి యాజమాన్యం బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో సులబ్ సంస్థ కూడా కార్మికులకు జీతాలు ఆలస్యంగా చెల్లిస్తోందని ఆరోపించారు. ప్రతి నెల వేతనాలు ఆలస్యంగా రావడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిత్యావసర సరుకులు కొనుగోలు చేయలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గులాబ్ కార్మికుల ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకొని సింగరేణి యాజమాన్యం, సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ వెంటనే స్పందించి ప్రతి నెల 7వ తేదీలోపు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంతెన లక్ష్మయ్య, నేదురి నరసయ్య, దాసరి రామ్మోహన్, సలాది స్వామి, రాజేందర్ పాల్గొన్నారు.

# వివోఏ లా న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## వివోఏ లకు సంఘీభావం తెలిపిన అఖిలపక్ష నాయకులు



**గుండాల, నేటిధాత్రి:** గుండాల మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయం ముందు విఓఏ లు 18 వ తారీకు నుండి చేస్తున్నటువంటి సమ్మెకు అఖిలపక్ష నాయకులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. వివోఏ లా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో వారి ఉద్యమానికి పెద్ద ఎత్తున మద్దతు తెలిపి నిరసన కార్యక్రమం చేపడతామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నుండి మాచర్ల సత్యం, ఈసం శంకరన్న, వసీమ్, తెల్లం రాజు, కోడూరి జగన్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నుండి గడ్డం లాలయ్య,యాసారపు వెంకన్న,పాయం ఎల్లన్న, సిపిఐ పార్టీ నుండి గడ్డం శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నుండి తెల్లం భాస్కర్,గడ్డం వీరన్న, తిరకవల్లూరి రాము, ఎంఆర్ పిఎస్ నుండి కొండ్రు లక్ష్మీనారాయణ, బొమ్మిర్ల నాగేశ్వరరావు, మిగతా నాయకులు, వారితోపాటు వివోఏ లు అరేం కాంతారావు,పొట్టయ్య, రాంబాబు,బొమ్మయ్య, కళావతి,ఈసం కృష్ణవేణి,వాంకుడోత్ కళావతి,రోజా,వినోద, విజయ,పార్వతి కల్పన,సుహాసిని, సంధ్య, శిరీష లావణ్య, కళ్యాణి,రాణి, కుంజ రజిత,తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో పుష్కర స్నానం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాళేశ్వరంలోని సరస్వతీ అంత్య పుష్కరాల సందర్భంగా గంగ స్నానమాచారించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్స్, యూత్ నాయకులు పాల్గొన్నారు

# పింఛన్ లబ్ధిదారులకు కేవైసీ అప్డేట్ క్యాంప్

**24 వార్డులో వార్డ్ కౌన్సిలర్ వేముల జ్యోతి శ్రీకాంత్**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపల్ పరిధిలో కారల్ మార్క్స్ కాలనీ 24 వార్డులో వార్డ్ కౌన్సిలర్ వేముల జ్యోతి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పింఛన్ లబ్ధిదారులకు కేవైసీ అప్డేట్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో ఉన్న నడవలేని అంగవైకల్యంతో బాధపడుతున్న వారి కోసం ఈ స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించడం జరిగింది ఈ క్యాంపులో సుమారు 30 మంది పింఛన్ లబ్ధిదారులు కేవైసీ అప్డేట్ చేసుకోవడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు కే వి అశోక్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఇర్ఫాన్ ,షాబీర్ ఖాన్, వేల్పుల మొగిలి, ఒనపాకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యం

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**పరకాల, నేటిధాత్రి:** ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని,సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నా చేతల్లో మాత్రం అభివృద్ధి కనిపించడం లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. శుక్రవారం పరకాల,నడికూడ మండలాలకు చెందిన సర్పంచులు,ఉపసర్పంచులతో హనుమకొండలోని తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామాల్లో సమస్యలు,అభివృద్ధి పనులు,సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని,గ్రామ పంచాయతీలకు నిధులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి,రైతుబంధు,మిషన్ భగీరథ వంటి పథకాలతో గ్రామాలు అభివృద్ధి చెందాయని గుర్తుచేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు నైపుణ్యత అవసరం

**విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టాస్క్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ యువతకు నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని, ఇటువంటి కోర్సులు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగించుకుని మంచి అవకాశాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య పిసిసి మెంబర్ చల్లూరి మధు మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ టాస్క్ టీచర్ విగ్నేష్ పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**వయోవృద్ధులు, మహిళలు, శిశువుల అవగాహన కార్యక్రమానికి విశేష స్పందన**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంరక్షణ, మహిళల వారోత్సవాలు, శిశువుల అవగాహన గ్రూపుల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీడీపీఓ ఉమారాణి, సూపర్వైజర్ దివ్య, సఖి విభాగం నుంచి మమత పాల్గొని వయోవృద్ధ మహిళలు కుటుంబ సభ్యులతో, ముఖ్యంగా కోడళ్ళతో సఖ్యతగా ఎలా ఉండాలో సూచనలు ఇచ్చారు. వయస్సు, ఆలోచనా విధానాల్లో తేడాలు ఉండటం వల్ల మాటల యుద్ధాలు జరిగే అవకాశాలు ఉంటాయని, అలాంటి పరిస్థితుల్లో సహనం చాలా ముఖ్యమని తెలిపారు. తీవ్రమైన దుర్వ్యవహారం జరిగినప్పుడు మాత్రమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ కార్డులను పంపిణీ చేశారు. సీనియర్ సిటిజన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జనపాల శంకరయ్య మాట్లాడుతూ, 2007లో రూపొందిన సీనియర్ సిటిజన్స్ చట్టం 2011 అధికరణం కింద బలంగా అమల్లో ఉందని తెలిపారు. చట్టబద్ధంగా, క్రమబద్ధంగా వ్యవహరిస్తూ అన్యాయం జరిగినప్పుడు మాత్రమే వ్యతిరేకించాలని సూచించారు. అంతవరకు కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి ఉండేందుకు ప్రయత్నించడం మంచిదన్నారు.నాలుగు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న డే కేర్ సెంటర్ ఇప్పుడు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇందులో ఆటలు, పాటలు, వినోద కార్యక్రమాల ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండి ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చన్నారు.బుచ్చయ్య మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు ఏనుగుల ఎల్లయ్య మాట్లాడుతూ కోపాన్ని తగ్గించుకొని సహనంతో వ్యవహరించాలని సూచించారు. సూపర్వైజర్ విద్యా మహిళలు సాత్విక ఆహారం తీసుకుంటూ ఆటలు, పాటలతో ఆనందంగా గడిపితే ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దొంత దేవదాసు వ్యాఖ్యానం ఆకట్టుకుంది. అంగన్వాడీ టీచర్లు బి. శాంతి, ఎస్. విజయ, ఏ. పద్మ, ఎన్. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**తడిసిన ధాన్యం సేకరణకు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు.....ఇప్పటి దాకా 80 శాతం సేకరణ పూర్తి....జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్....తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్...**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** తడిసిన ధాన్యం సేకరణ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం, తూకం వేసి తరలించడానికి సిద్ధంగా ఉన్న బస్తాల వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అడిగి ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ సారి వరి దిగుబడి, కొనుగోలు కేంద్రాలకు రాక పెరిగిందని, జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 33 వేల 758 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటి దాకా 80 శాతం కొనుగోలు చేశామని తెలిపారు. డీఆర్డీఓ, సహకార శాఖ, మెప్మా, పౌర సరఫరాల శాఖ, రవాణా శాఖ ఇతర శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలు ధాన్యం, గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేసేలా మండలాలకు ప్రత్యేక అధికారులు, అన్ లోడింగ్ వద్ద అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. కొనుగోళ్ల ప్రక్రియ పై ప్రతి రోజు ఉదయం అన్ని శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేస్తూ.. కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలాల్లో కొంత వర్షం కురిసిందని, దీంతో తాను తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించానని పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అపరల్ పార్క్, గోదాములకు తరలించి.. అక్కడ అన్ లోడింగ్ చేయిస్తున్నామని, హమాలీలకు నీరు, ఆహారం అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు వర్షం కారణంగా తడిసిన ధాన్యం సేకరణ విషయంలో ఇబ్బందులు లేవని, రైతులు ఈ విషయంలో ఆందోళన చెందవద్దని కలెక్టర్ సూచించారు. తూకం వేసి ఉన్న ధాన్యం బస్తాలను తరలించడానికి వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగుతుందని, సాధ్యమైనంత త్వరగా కొనుగోళ్ళు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పరిశీలనలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన బాల్య మిత్రులు



**డికూడ, నేటిధాత్రి:** మండల కేంద్రంలో ఇటీవల మరణించిన ఆకారపు క్రాంతి కుమార్ కుటుంబాన్ని పదవ తరగతి 2007-08 సంవత్సరానికి చెందిన స్నేహితులు కలిసి పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మిత్రులందరూ క్రాంతి కుమార్ కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండాలనే ఉద్దేశంతో విరాళాలు సేకరించగా ప్రస్తుతం 50,000కు పైగా వచ్చాయి ఈ మొత్తాన్ని క్రాంతి భార్య,కుమారుడి పేరుపై జాయింట్ అకౌంట్ తెరిచి ఫిక్స్డ్ డిపాజిట్ చేయాలని నిర్ణయించుకున్నామని,వారి కుటుంబ సభ్యుల సమక్షంలో హామీ ఇవ్వడం జరిగింది. అలాగే భవిష్యత్తులో కూడా ఎలాంటి సహాయం అవసరమైనా తమ వంతు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పదవ తరగతి 2007-08 బ్యాచ్ మిత్రులు దేవునూరి ప్రశాంత్, మొర్రి పరశురామ్,ఎండిగ శ్రీధర్,కడివెండి ప్రశాంత్, చెంగెల్లి వేణు,పోశనపెల్లి చంద్రమౌళి,గొల్లపెల్లి శివ, సంగాల రాజు,కె.మహేందర్, ఓ.పున్నం చందర్ తదితరులు పాల్గొన్నారు.

# తాటివనం దగ్ధంచేసిన నిందితుడి పై కేసు నమోదు చేయాలి



**మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ రమేష్ గౌడ్ డిమాండ్**

**నర్సంపేట, నేటిధాత్రి:** చెన్నారావుపేట మండలం లింగగిరిలో తాటి చెట్లను కావాలనే దగ్ధం చేసిన కడగండ్ల పెద్ద యాకయ్యపై కేసు నమోదు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.యాకయ్య తాటి వనానికి నిప్పు పెట్టడంతో సుమారు 20 తాటి చెట్లు పూర్తిగా కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గౌడ కులస్తులతో కలిసి కాలిపోయిన తాటి వనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా గౌడ కులస్తులకు జీవనాధారమైన తాటి, ఈత చెట్లను కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూస్వాములు ఇష్టారీతిన నరికివేయడం, దగ్ధం చేస్తున్నారని ఆరోపించారు.నిజామాబాద్ జిల్లా బీంగల్ మండలం ముజుకూరు గ్రామంలో వెయ్యి ఈత చెట్లను జేసీబీ సహాయంతో ఓజ్జమ్ భూమేష్ తొలగించాడని, హన్మకొండ జిల్లా కమలాపురంలో 1000, శనిగరంలో 200, గునిపర్తిలో 800 తాటి, ఈత చెట్లు అగ్నికి ఆహుతయ్యాయని తెలిపారు. సొంత భూమిలో ఉన్న తాటి, ఈత చెట్లను నరకాలంటే ఆబ్కారి, రెవెన్యూ అధికారుల అనుమతి అవసరమని, ఎవరి అనుమతి లేకుండా 20 తాటి చెట్లను యాకయ్య దగ్ధం చేయడం దారుణమని అన్నారు.ఈ ప్రమాదం కారణంగా వాటి మీద ఆధారపడి బతుకుతున్న గౌడ కులస్తులు జీవనోపాధిని కోల్పోయారని తెలిపారు. ఇప్పటికే స్థానిక పోలీసులు, ఆబ్కారి శాఖ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశామని, వెంటనే స్పందించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని నష్టపోయిన గీత కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో మోకుదెబ్బ చెన్నారావుపేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, లింగగిరి గౌడ సంఘం అధ్యక్షులు పులి రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బూర్గు శ్రీనివాస్, అమీనాబాద్ గౌడ సంఘం అధ్యక్షులు అంబాల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు బూడిద చిన్న వెంకటేశ్వర్లు గౌడ్, పూజారి శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు గంగపురపు వెంకన్న, పులి అశోక్ గౌడ్, పరకాల రాజన్న గౌడ్, సట్ల నవీన్ గౌడ్, గట్టు వెంకటేశ్వర్లు గౌడ్, సప్పిడి సాగర్ గౌడ్, గట్టు ఎల్లాగౌడ్, పులి శోభన్ గౌడ్, మంద అఖిల్ గౌడ్, పులి సుమన్ గౌడ్, విలాసారాపు ఎల్లాగౌడ్, గంగాపురపు రాంబాబు గౌడ్, బొల్లెపెల్లి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1న సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడి విజయవంతం చేయాలి

**మాజీ సర్పంచుల ఫోరం జెఏసి నేత మోడెం విద్యాసాగర్ గౌడ్..**



**నర్సంపేట, నేటిధాత్రి:** మాజీ సర్పంచుల బకాయి బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అందుకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయాలని మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర జాక్ నాయకులు మోడెం విద్యాసాగర్ గౌడ్ పిలుపునిచ్చారు. జూన్ 1న రాష్ట్ర జాక్ కమిటీ ఆధ్వర్యంలో ఈ ముట్టడి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచుల బాధలు వర్ణనాతీతమని ఆయన అన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు.ఏడాదిన్నర కాలంగా అడిగినా పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడం సిగ్గుచేటని, రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1200 కోట్లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచుల కుటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని ఆవేదన వ్యక్తం చేశారు.వందల కోట్ల రూపాయల బకాయిలు ఉంటే రూ.153 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకు మాజీ సర్పంచుల పోరాటం ఆగదని మోడెం విద్యాసాగర్ గౌడ్ స్పష్టం చేశారు.

# రైస్ మిల్లును సందర్శించిన



**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి రూరల్ గ్రామంలో గోర్లవీడు వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. మిల్లులో వడ్ల నిల్వ, ప్రాసెసింగ్ విధానం, రోజుకు ఎంత మేర వడ్లు స్వీకరిస్తున్నారనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రైతుల నుండి సాధ్యమైనంత ఎక్కువ వడ్లను పారదర్శకంగా కొనుగోలు చేయాలని సూచించడం జరిగిందిఅలాగే రానున్న రోజుల్లో వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున వడ్ల లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని రైస్ మిల్ యాజమాన్యానికి సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను స్థానిక పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రోజువారీ వడ్ల కొనుగోలు, ఎగుమతులపై నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశించారు

# జెండాగద్దెల నిర్మాణానికి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం



**నర్సంపేట, నేటిధాత్రి:** తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు పార్టీ జెండా గద్దెల నిర్మాణానికి అనుమతి కోరుతూ టీఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి తడిగొప్పుల మల్లేష్ మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ, నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లో జెండా గద్దెల నిర్మాణాన్ని రానున్న రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. త్వరలోనే మండల కేంద్రాల్లో, అనంతరం గ్రామ పంచాయతీల పరిధిలో కూడా జెండా గద్దెల నిర్మాణం పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నామన్నారు.త్వరలో రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి పూర్తి స్థాయిలో అభ్యర్థులను ప్రకటిస్తామని, టీఆర్ఎస్ పార్టీ జెండా పండుగను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామని మల్లేష్ పేర్కొన్నారు.

# 26వ డివిజన్‌లో ఆసరా పెన్షన్ల ఆధార్ అథెంటికేషన్ పూర్తి



**నర్సంపేట, నేటిధాత్రి:** మున్సిపాలిటీ 26వ డివిజన్‌లో ఆసరా పెన్షన్ లబ్ధిదారుల ఫేస్ రికగ్నైజేషన్, ఆధార్ అథెంటికేషన్ కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. శివనగర్ జయశ్రీ టాకీస్ వెనుక గల జి.ఆర్. గార్డెన్‌లో స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డ్ ఆఫీసర్, బిల్ కలెక్టర్లు ప్రత్యేక యాప్ ద్వారా లబ్ధిదారుల ఫోటోలను సేకరించి ఆధార్ వివరాలను అనుసంధానం చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు లబ్ధిదారులు ఒరిజినల్ ఆధార్ కార్డులతో పాల్గొని బయోమెట్రిక్, ఫేస్ అథెంటికేషన్ పూర్తి చేసుకున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీదేవి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆసరా పెన్షన్లు క్రమం తప్పకుండా అకౌంట్లలో జమ కావాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అథెంటికేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ పూర్తి కాని పక్షంలో పెన్షన్ నిలిపివేసే అవకాశం ఉందని, పట్టణంలోని ప్రతి ఒక్కరూ జూన్ 15వ తేదీలోగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, డివిజన్ ముఖ్య నాయకులు వేల్పుల కన్నయ్య, నాడెం రామకృష్ణ, గుండబోయిన శివకోటి, దోనాల రవి, ఇరగదిన్ల పెంచలయ్య, మార్త శంకర్, మండల సత్యనారాయణ, మండల సంతోష్, సంఘ రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# మిస్ వెనెజువెలా ఆండ్రియాపై స్టైలిస్ట్ దాడి...





ప్రపంచ సినిమా, ఫ్యాషన్ రంగం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఈ నెల 19న మొదలైన సంగతి తెలిసిందే. రెడ్ కార్పెట్‌పై హొయలొలికించడానికి ప్రపంచవ్యాప్తంగా అందాల భామలు ఈ వేడుకలో భాగం కావడానికి తహతహలాడుతుంటారు. ఫ్రాన్స్ వేదికగా జరుగుతున్న ఈ వేడుకలో పెర్ఫామ్ చేయడానికి ఎంతోమంది తారలు, మోడల్స్ క్యూ కట్టారు. అక్కడ చోటు చేసుకున్న ఓ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేన్స్‌లోని హోటల్ రూమ్‌లో సెలబ్రిటీ స్టైలిస్ట్ లగునా (ఝుస్త్రబఝు) తనపై కత్తెరతో దాడి చేసినట్లు 2025 మిస్ వెనెజువెలా ఆండ్రియా డెల్‌వాల్ ఆరోపించారు. ముఖంపై రక్తపు గాయాలను చూపిస్తూ ఆండ్రియా ఒక వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

ఆ వీడియోలో ఆమె ముఖంపై రక్తపు మరకలు కనిపిస్తుండగా.. గది అంతా గందరగోళంగా కనిపించింది. ఆ స్టైలిస్ట్ సైతం అక్కడే ఉండడం గమనార్హం. ఆండ్రియాపై దాడి గురించి హోటల్ బృందం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో లగునాను పోలీసులు అరెస్ట్ చేసినట్లు అక్కడి మీడియా వార్తలు ప్రచురించింది. అయితే లగునా, ఆండ్రియా మధ్య గొడవకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. అలాగే కేన్స్ నిర్వాహకులు, ఫ్రాన్స్ ప్రభుత్వం నుంచి కూడా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఆండ్రియా డెల్‌వాల్ చికిత్స పొంది ప్రమాదం నుంచి బయట పడినట్లు మీడియా తెలిపింది.

# ఇండస్ట్రీ వ్యక్తిని పెళ్లి చేసుకోను

●జీవిత భాగస్వామిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన అనన్య నాగళ్ల ●వ్యక్తిత్వం, విలువలకే ప్రాధాన్యం అంటున్న హీరోయిన్



తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి అనన్య నాగళ్ల తన వ్యక్తిగత జీవితం, పెళ్లిపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తాను పెళ్లి చేసుకునే వ్యక్తి సినీ ఇండస్ట్రీకి చెందినవాడు కాకూడదని స్పష్టం చేసిన అనన్య, జీవిత భాగస్వామి విషయంలో తనకు కొన్ని స్పష్టమైన అభిప్రాయాలు ఉన్నాయని వెల్లడించింది.

ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, "నాకు జీవితంలో ప్రశాంతత చాలా ముఖ్యం. సినిమా రంగంలో ఉండే ఒత్తిళ్లు, ప్రచారం, పోటీ వాతావరణం వ్యక్తిగత జీవితంపై ప్రభావం చూపుతాయి. అందుకే ఇండస్ట్రీకి దూరంగా ఉండే వ్యక్తితో జీవితం గడపాలని అనుకుంటున్నాను" అని చెప్పింది.

అలాగే తనను అర్థం చేసుకునే వ్యక్తి కావాలని, పేరు, డబ్బు, హోదా కంటే మనసు, పరస్పర గౌరవం ముఖ్యమని తెలిపింది. "సెలబ్రిటీ అనే గుర్తింపుకంటే మనిషిగా అర్థం చేసుకునే వ్యక్తి దొరకడం చాలా ముఖ్యమైన విషయం" అని పేర్కొంది.

ఇటీవల అనన్య నాగళ్ల సోషల్ మీడియాలో కూడా బాగా యాక్టివ్‌గా ఉంటూ తన అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తపరుస్తోంది. ముఖ్యంగా వ్యక్తిగత జీవితం, కెరీర్ బ్యాలెన్స్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలు యువతలో చర్చనీయాంశంగా మారుతున్నాయి.

**కెరీర్‌పైనే పూర్తి దృష్టి**

ప్రస్తుతం తాను పూర్తిగా సినిమాలపైనే దృష్టి పెట్టానని అనన్య తెలిపింది. మంచి కథలు, నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంపిక చేసుకుంటున్నానని చెప్పింది. చిన్న పాత్ర అయినా గుర్తుండిపోయేలా చేయాలన్నదే తన లక్ష్యమని పేర్కొంది.

తెలుగు ప్రేక్షకుల్లో సహజ నటిగా గుర్తింపు పొందిన అనన్య, విభిన్నమైన పాత్రలతో ముందుకు సాగుతోంది. సోషల్ మీడియాలో గ్లామర్ కంటే సింప్లిసిటీకి ప్రాధాన్యం ఇవ్వడం కూడా ఆమెకు ప్రత్యేక అభిమాన వర్గాన్ని తీసుకొచ్చింది.

**సోషల్ మీడియాలో వైరల్**

"ఇండస్ట్రీ వ్యక్తిని పెళ్లి చేసుకోను" అన్న అనన్య వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు ఆమె అభిప్రాయాన్ని సమర్థిస్తుండగా, మరికొందరు ఇది వ్యక్తిగత నిర్ణయమని వ్యాఖ్యానిస్తున్నారు. సినీ రంగంలో ఉన్న సంబంధాల ఒత్తిళ్ల నేపథ్యంలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

# అటు 'స్పిరిట్'.. ఇటు 'రోమాంచకం'.. సందీప్ వంగా ప్లానింగ్ అదుర్స్!




'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్', 'యానిమల్' వంటి చిత్రాలతో పాన్-ఇండియా స్థాయిలో సంచలన విజయాలు అందుకున్న బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా . ప్రస్తుతం ఆయన రెబల్ స్టార్ ప్రభాస్ తో 'స్పిరిట్' అనే పాన్ వరల్డ్ సినిమాను చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాపై ఎలాంటి అంచనాలు ఉన్నాయో కూడా తెలియంది కాదు. ఒక వైపు 'స్పిరిట్' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉంటూనే.. మరోవైపు సరికొత్త యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ 'రోమాంచకం' అనే చిత్రాన్ని సందీప్ రెడ్డి వంగా సమర్పిస్తున్నారు. ఆయన సోదరుడు, ప్యాషనేట్ ప్రొడ్యూసర్ ప్రణయ్ రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఈ ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. యంగ్ టీమ్‌తో కలిసి వంగా బ్రదర్స్ ఈ సినిమాను చేస్తుండటంతో.. 'రోమాంచకం'పై భారీగా అంచనాలు మొదలయ్యాయి. తాజాగా ఈ మూవీ టైటిల్ లుక్ పోస్టర్‌ను దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తన ఎక్స్ వేదికగా విడుదల చేశారు.





"కథ వింటున్నంత సేపూ నేను హాయిగా నవ్వుకుంటూనే ఉన్నాను. ఈ ఎంటర్‌టైన్‌మెంట్ వెనుక ఒక బలమైన ఎమోషనల్ టచ్ కూడా ఉంది. మొదటిసారిగా నేను ఒక సినిమాను సమర్పిస్తున్నాను. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్ నుంచి ఒక వినూత్నమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని ప్రకటిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది" అని సందీప్ వంగా తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ చిత్రంలో 'మేం ఫేమస్' ఫేమ్ సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా.. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. ఈ పోస్టర్‌ను గమనిస్తే.. సరికొత్త యూత్ ఫుల్ వైబ్స్, ఎమోషనల్ ఫీల్‌తో అందరి హృదయాలను గెలుచుకుంటోంది. పోస్టర్‌లో చూపించిన ఫింగర్ హార్ట్ సైన్, కలర్‌ఫుల్ డిజైన్ సినిమా ఎంత ఫ్రెష్‌గా ఉండబోతోందో తెలియజేస్తున్నాయి. సుమంత్ ప్రభాస్, అనంతికల సరికొత్త జోడీ ఈ వినూత్న కథకు మరింత నిండుదనాన్ని తీసుకురానుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ పోస్టర్‌తో లవ్, ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు అందమైన భావోద్వేగాలతో సాగే ఒక ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్ చిత్రమని మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఇంకా పోస్టర్ పై ఉన్న 'ప్రేమ, హాస్యం, ఉత్కంఠ'అనే ట్యాగ్‌లైన్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతోంది. వాసుకి వైభవ్ సంగీతం, పవన్ పప్పుల సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి డిజిటల్ భాగస్వామిగా నెట్‌ఫ్లిక్స్ వ్యవహరిస్తోంది. పలువురు ప్రతిభావంతులైన యువ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్న ఈ 'రోమాంచకం' చిత్రం గురించి మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్స్‌ను మేకర్స్ త్వరలోనే తెలియజేయనున్నారు.

# దేవిశ్రీతో సుకుమార్ ప్రయాణం ముగిసినట్లేనా?







## టాలీవుడ్‌లో చర్చనీయాంశమైన దర్శకుడు--సంగీత దర్శకుడి కలయిక

## 'పుష్ప-2' తర్వాత విభేదాల ప్రచారం.. కొత్త సంగీత దర్శకుడి వెతుకులాట?

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత విజయవంతమైన దర్శకుడు--సంగీత దర్శకుడి కలయికలలో ఒకటిగా గుర్తింపు పొందిన సుకుమార్--దేవిశ్రీ ప్రసాద్ జోడీ గురించి ప్రస్తుతం సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. 'ఆర్య' సినిమాతో ప్రారంభమైన వీరి ప్రయాణం 'జగడం', '100% లవ్', 'నాన్నకు ప్రేమతో', 'రంగస్థలం', 'పుష్ప' వంటి భారీ విజయాల వరకు కొనసాగింది. ఈ సినిమాల్లో దేవిశ్రీ అందించిన సంగీతం, నేపథ్య సంగీతం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుని సినిమాల విజయాల్లో కీలక పాత్ర పోషించాయి.

సుకుమార్ సినిమాలకు దేవిశ్రీ సంగీతం ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చింది. భావోద్వేగ సన్నివేశాలను మరింత ప్రభావవంతంగా మార్చడంలో దేవిశ్రీ ప్రతిభ ఎప్పటికప్పుడు కనిపించింది. ముఖ్యంగా 'రంగస్థలం', 'పుష్ప' చిత్రాల్లో పాటలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. అందుకే ఈ కలయికకు ప్రత్యేక అభిమాన వర్గం ఏర్పడింది.

అయితే ఇటీవల ఈ ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తినట్లు సినీ పరిశ్రమలో ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా 'పుష్ప-2' నిర్మాణ సమయంలో నేపథ్య సంగీతం విషయంలో భేదాభిప్రాయాలు వచ్చినట్లు సమాచారం. కొన్ని కీలక సన్నివేశాలకు అందించిన నేపథ్య సంగీతంతో దర్శకుడు పూర్తిగా సంతృప్తి చెందలేదని, అందుకే మరికొంతమంది సంగీత దర్శకుల సహాయం తీసుకున్నారనే వార్తలు వినిపించాయి.

ఈ పరిణామం దేవిశ్రీ ప్రసాద్‌ను అసంతృప్తికి గురిచేసిందని, ఒక కార్యక్రమంలో ఆయన పరోక్షంగా తన భావోద్వేగాన్ని వ్యక్తం చేశారనే చర్చ కూడా సాగింది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

ఇప్పుడీ చర్చ మరింత వేడెక్కింది. మెగా హీరో రామ్ చరణ్‌తో సుకుమార్ తెరకెక్కించబోయే తదుపరి భారీ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ స్థానంలో కొత్త సంగీత దర్శకుడిని ఎంపిక చేయనున్నారనే వార్తలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. కొత్త తరహా సంగీతం కోసం దర్శకుడు మార్పు కోరుకుంటున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇదే సమయంలో దేవిశ్రీ ప్రసాద్ 'ఎల్లమ్మ' సినిమాతో నటుడిగా కొత్త ప్రయాణం ప్రారంభించబోతున్నారనే వార్తలు కూడా చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రానికి దేవిశ్రీ పూర్తి స్థాయిలో సంగీతం అందించలేకపోయారని, కొన్ని బాధ్యతలు మరో సంగీత దర్శకుడికి వెళ్లాయనే ప్రచారం కూడా వినిపిస్తోంది.

ప్రస్తుతం రామ్ చరణ్--సుకుమార్ సినిమా కథా దశలోనే ఉందని సమాచారం. కథ పూర్తిగా సిద్ధమైన తర్వాతే సంగీత దర్శకుడిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అయితే సుకుమార్--దేవిశ్రీ ప్రసాద్ కలయిక నిజంగానే ముగుస్తుందా? లేక ఇవన్నీ కేవలం ప్రచారాలేనా? అన్నది అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆసక్తికరంగానే మారింది.

ఒకప్పుడు తెలుగు సినీ సంగీతానికి కొత్త ఊపు తీసుకొచ్చిన ఈ విజయవంతమైన కలయిక భవిష్యత్తులో కొనసాగుతుందా లేదా అన్నది ఇప్పుడు అభిమానుల్లో పెద్ద చర్చగా మారింది.



నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
2004-2026

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

